విజయవాడ శాంతినగర్‌లో ఓటు వేసి సిరా చుక్క చూపిస్తున్న సిపిఎం సెంట్రల్ అభ్యర్థి సిహెచ్.బాబూరావు దంపతులు

అల్లూరి జిల్లా అరకులోయలో ఓటు వేసిన సిపిఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స

విశాఖ షిప్‌యార్డు హైస్కూల్‌లో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన జగ్గునాయుడు

అల్లూరి జిల్లా రాజవొమ్మంగిలో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు

కర్నూలులోని ఖడక్‌పురలో ఓటు వేసిన సిపిఎం పాణ్యం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్ దంపతులు

నెల్లూరులో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్

గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఓటు వేసిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు

గుంటూరు ఎల్‌బి నగర్‌లో ఓటు వేసిన సిపిఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాదలో ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు


పార్వతీపురం మన్యం జిల్లా సవరకోటపాడులో ఓటు వేసిన సిపిఎం అభ్యర్థి రమణ

సమస్యలపై గళమెత్తిన ఓటరు

- ఎన్నికలు బహిష్కరణ - తహశీల్దార్ హామీతో పోలింగ్
- పంచాయతీలుగా గుర్తించాలని గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి - యంత్రాంగం

ఐదేళ్లకు ఒక్కసారి జరిగే పోలింగ్ సమయంలోనైనా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏలూరు జిల్లా దేశవరం గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. రోడ్డువేస్తేనే ఓటు అని ఎన్నికలను బహిష్కరించారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు సౌదీ నుంచి నరసాపురం వచ్చిన ఓటర్‌కు చేదు అనుభవం ఎదురైంది. తన ఓటు లేకపోవడంతో నిరుత్సాహపడ్డారు. గిరిజన గ్రామాలను పంచాయతీలకు ఏర్పాటు చేయాలని ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని పలు గిరిజన గ్రామస్తులు ఆందోళనకు దిగారు.

రోడ్డు వేస్తేనే ఓటు వేస్తామని ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని దేశవరం గ్రామస్తులు ఓటింగ్ బహిష్కరించారు. ఎన్నో ఏళ్లుగా తాము నడవడానికి దారి లేదని మొరపెట్టుకున్నా, అర్జీలు ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, తహశీల్దార్ వారి వద్దకు వెళ్లి రోడ్డు వేస్తామని, సమస్యను పరిష్కరిస్తామని చెప్పినా వారు ఓటు వేయడానికి నిరాకరించారు. కలెక్టర్ దృష్టిలో పెట్టామని, రోడ్డు వేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు పోలింగ్‌లో పాల్గొన్నారు.

ప్రత్యేక పంచాయతీ కోసం గిరిజనుల డిమాండ్

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని గిరిజన గ్రామాలకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసి ఐటిడిఎలో కలపాలని వంక బొత్తప్పగూడెం, మర్రిగూడెం, తంగేళ్లగూడెం, బిల్లిమిల్లి, కిచప్పగూడెం గ్రామాల ప్రజలు ఓటు వేయడానికి నిరాకరించారు. మర్రిగూడెం, వంకబొత్తగూడెం గ్రామంలో నివసిస్తున్న గిరిజనుల్లో 358 మంది ఓటర్లు ఉండగా వారు పోలింగ్ బహిష్కరించారు. తమ గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసి ఐటిడి పరిధిలో చేర్చాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం తహశీల్దార్ వారి వద్దకు వెళ్లారు. గిరిజనులంతా కలిసి అధికారులకు వినతిపత్రం అందించారు. ఓటు గ్రామానికి చెందిన ఒకరితో ఓటు వేయించి తహశీల్దార్ వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో గిరిజనులు తహశీల్దార్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన బొలెరో వాహనంలో పెద్దకోట పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా కివర్ల ఘాట్ రోడ్డు కుడియా గ్రామ సమీపంలో వాహనం బోల్తాపడింది. 18 మందికి గాయాలవ్వగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.క్షతగాత్రులను విన్నకోట ప్రభుత్వ ఆసుపత్రికి, విశాఖలోని కెజిహెచ్‌కు తరలించారు.

ఆందోళన చేస్తున్న ఏలూరు జిల్లా చింతలపూడి మండలం దేశపురం గ్రామస్తులు

అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు డోలీపై తీసుకొస్తున్న గ్రామస్తులు

పాడేరులో కుండపోత వర్షం

అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు కురిసిన కుండపోత వర్షంతో పోలింగ్‌కు అంతరాయం కలిగింది. కొంతమంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోయారు.

సౌదీ నుంచి వచ్చినా ఓటు లేదు

ఎన్నికల్లో ఓటు వేసేందుకు నరసాపురం పట్టణంలోని 25వ పోలింగ్ బూత్‌లో చినముత్తేవి బాలాజీ శ్రీరామ్ సౌదీ నుంచి ఇండియాకు వచ్చారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లగా..ఓటు లేదని చెప్పడంతో శ్రీరాము షాకయ్యారు. వీసాకు ఇంకా సంవత్సరం ఉన్నప్పటికీ రూ.50 వేలు టికెట్టు తీసుకొని ఇండియాకు వచ్చానని, తీరా ఓటు లేదని చెప్పడంతో బాధే సిందని శ్రీరాము చెప్పారు.

వ్యాన్ బోల్తా పడి 18 మందికి గాయాలు

అల్లూరి జిల్లా పెద్దకోట పంచాయతీ పరిధి వేలమామిడి, సీడివలస పాటిపల్లి గ్రామాలకు చెందిన 35 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వైసిపి

విఆర్‌ఒ అడపా రాంబాబు గిరిజనులతో మాట్లాడి వారిని ఒప్పించారు. గిరిజనులు రాసుకున్న వినతిపత్రాన్ని విఆర్‌ఒ రాంబాబుకు అందించిన అనంతరం గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

బిజెపి అండతో టిడిపి అరాచకం

- ఎన్నికల కమిషన్ తీరు ఏకపక్షం
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర బిజెపి ప్రభుత్వ సహకారంతో టిడిపి రెచ్చిపోయిందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. పొత్తు కుదుర్చున్న రోజు నుంచి పోలింగ్ రోజు వరకు అధికారులను భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. అయినా ప్రజలు జగన్‌ను విశ్వసించి పెద్దయెత్తున ఓటింగ్‌కు వచ్చారని పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎవరికి ఓటు వేయాలనే అంశంపై ముందుగానే ప్రజలు స్పష్టమైన నిర్ణయానికి వచ్చారన్నారు. అందుకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి పోలింగ్‌లో భయభ్రాంతులు సృష్టించేందుకు టిడిపి కుట్రలు చేసిందని విమర్శించారు. అలాగే లేని టైట్లింగ్ యాక్టును తెచ్చి అబద్ధాలతో కుట్రలు పన్నిందన్నారు. చిత్తూరు జిల్లాలో ఉదయం కత్తిపోట్లతో టిడిపి నేతలు ఈ అరాచక కాండను ప్రారంభించారని ఆరోపించారు. పోలింగ్ బూత్‌ల వద్ద టిడిపి కార్యకర్తలు, గూండాలు రెచ్చిపోయి దాడులు చేశారని అన్నారు. అద్దంకి, పీలేరు, సత్తెనపల్లి, నర్సారావుపేట, మాచర్ల నియోజకవర్గాల్లో హింసాకాండకు దిగారన్నారు. పలు బూత్‌లలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని విమర్శించారు. ఇవిఎంలను ధ్వంసం చేశారని ఆరోపించారు. నర్సారావుపేటలో తమ పార్టీ ఎమ్మెల్యేపై దాడికి తెగబడ్డారని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో టిడిపి చేసిన అరాచకాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా సరిగ్గా స్పందించలేదని విమర్శించారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించిందని అన్నారు.

ఓటమి భయంతోనే వైసిపి దాడులు

- చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటమి భయంతోనే వైసిపి దాడులకు తెగబడిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. జగన్ అరాచక పాలనకు గుడ్‌బై చెప్పేందుకు తెల్లవారుజాము నుంచే ఓట్లు వేసేందుకు క్యూలైన్లలో ఎదురుచూస్తున్న ప్రజలే నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను మంగళగిరిలోని టిడిపి కార్యాలయం నుంచి చంద్రబాబు పర్యవేక్షించారు. ప్రజల్లో వచ్చిన తిరుగుబాటుతో ఓటమి కళ్లకు కనిపిస్తుండడంతో వైసిపి నేతలు ఎక్కడికక్కడ దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు.

మండుటెండలను లెక్కచేయకుండా తెల్లవారుజాము నుంచే ఓటింగులో పాల్గొనేందుకు పెద్దయెత్తున క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతోందని తెలిపారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసిపి వ్యతిరేక పవనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. తెనాలిలో క్యూలైన్‌లో రమ్మని చెప్పినందుకు ఓటరుపై వైసిపి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గంలో వైసిపి హింసను కట్టడి చేయడంలో స్థానిక పోలీసు అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. పోలింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తూ, ఓటు హక్కును హరిస్తున్న వారిపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి వైసిపి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓటరుపై దాడి చేయడం, తక్కెళ్లపాడు పోలింగ్ స్టేషన్ వద్ద ఎస్‌సి మహిళలపైకి గుంటూరు వైసిపి ఎంపి అభ్యర్థి కిలారు రోశయ్య కారుతో దూసుకురావడం దుర్మార్గమని అన్నారు. పుంగనూరు, మాచర్ల, రైల్వే కోడూరు, మైదుకూరు, ఆమదాలవలస, తాడికొండ నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ కూటమి ఏజెంట్లపై దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

బస్సుల కొరత

- ప్రజలకు తీవ్ర ఇక్కట్లు
- దూర ప్రాంత సర్వీసులూ లేవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలవేళ రాష్ట్రంలో ప్రయాణికులకు బస్సుల కొరత ఏర్పడింది. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే, ఆర్‌టిసి అధికారులు ఆయా డిపోల్లో ఉన్న బస్సులను ఎన్నికల సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు వినియోగించారు. ప్రతి డిపోలోనూ అత్యధిక బస్సులను వీటి కోసమే ఉపయోగించారు. దీంతో ఈ విషయం తెలియని ప్రయాణికులు బస్టాండ్‌లలో, రిక్వెస్ట్ స్టాప్‌లలో గంటల తరబడి వేచి చూశారు. బస్టాండ్‌లలో ఉన్న ఆర్‌టిసి అధికారులు బస్సులు లేవని, ఇప్పుడే రావని.. ఇతర ప్రత్యామ్నాయ మర్గాల ద్వారా గమ్యస్థానాలకు వెళ్లాలంటూ కనీసం ప్రకటన కూడా చేయలేదు. దీంతో ఆర్‌టిసి డిపో అధికారులతో ప్రయాణికులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

సమయానికి లేని దూర ప్రాంత సర్వీసులు

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఈసారి లక్షలాది మంది ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర వర్గాల వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తరలివచ్చారు. వీరంతా శుక్ర, శని, ఆదివారాల్లో ఇళ్లకు చేరుకున్నారు.

ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబయిలలో వివిధ ఉద్యోగాలు, ఉపాధి పనుల్లో నిమగ్నమైన వీరంతా సొంతూళ్లకు క్యూ కట్టారు. అయితే సోమవారంతోనే వీరికి సెలవులు ముగియటం, ఇతరత్రా కారణాలతో ఓటు వేసిన వెంటనే.. వారు ఉద్యోగాలు చేసే ప్రదేశాలకు పయనమయ్యారు. వారి కోసం ఆర్‌టిసి అధికారులు ఎటువంటి స్పెషల్ సర్వీసులు వేయలేదు. ఉన్న సర్వీసులు కూడా సమయానికి రాలేదు. దీంతో విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖతోపాటు రాష్ట్రంలోని ప్రధాన బస్టాండ్లన్నీ దూర ప్రాంతాలకు వెళ్లే వారితో కిటకిటలాడిపోయాయి. మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు వేచి ఉన్నా వీరికి బస్సులు దొరకలేదు. ఓవైపు లగేజీ, మరో వైపు గంటల తరబడి నిలబడటం తదితర కారణాలతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఆర్‌టిసి సర్వీసులు అనుకున్న సమయానికి రాకపోవటం, వచ్చినా వాటిలో సీట్లు లేకపోవటంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ట్యాక్సీలు, కార్లను ఎంచుకుని, వారికి అధిక మొత్తంలో చెల్లించి మరీ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎన్నికల చరిత్రలో ప్రత్యేకమైన రోజు

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ఎన్నికల చరిత్రలో సోమవారం ప్రత్యేకమైన రోజు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ఓటు వేయడానికి ప్రజలు చూపించిన ఉత్సాహం, వారిలో వెల్లివిరిసిన చైతన్యం చూశాక కొత్త చరిత్రకు ఇది శ్రీకారం అనిపించిందని సోమవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అరాచకానికి ముగింపు పలికి ప్రజాస్వామ్యం పాలన సాధించుకోవాలనే కసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రతి ఓటరులోనూ స్పష్టంగా కనిపించిందని తెలిపారు. ఒకే రకమైన సంకల్పంతో ఓటు వేయడానికి వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలు వచ్చారని వివరించారు. రాష్ట్రం కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు అని తెలిపారు. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితులు చూస్తే 80 శాతానికి పైగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని, ఇది శుభసూచకమని తెలిపారు.

జొమాటోకు రూ.175 కోట్ల లాభాలు

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.175 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.188 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఫుడ్ డెలివరీ వ్యాపారం స్థూల ఆర్డర్ విలువ (జిఒవి) 28 శాతం పెరిగి రూ.8,439 కోట్లుగా నమోదయ్యింది. కాగా.. 2023-24లో మొత్తంగా రూ.351 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2022-23లో రూ.971 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ రూ.3,562 కోట్లకు చేరింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.2,056 కోట్లుగా ఉంది.

వికలాంగ సిబ్బందితో ప్రత్యేక పోలింగ్ కేంద్రం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

నంద్యాల, కర్నూలు జిల్లాల్లో వికలాంగుల సిబ్బందితో నాలుగు పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని, ఆత్మ విశ్వాసాన్ని నింపే దిశగా ప్రత్యేక చర్యలను జిల్లా ఎన్నికల అధికారులు చేపట్టారు. అందులో భాగంగా కర్నూలు నియోజకవర్గం ఎస్ఎపి క్యాంపులోని కట్టమంచి రామలింగారెడ్డి స్మారక మున్సిపల్ పాఠశాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల కేంద్రాన్ని రంగు రంగుల ఫ్లెక్సీ బోర్డులతో, స్వాగత తోరణాలతో తీర్చిదిద్దారు. ఇందులో పనిచేసే ఎన్నికల సిబ్బంది అందరూ కూడా వికలాంగులు కావడం ప్రత్యేకత సంతరించుకుంది. సాధారణ సిబ్బందికి ఏమాత్రమూ తీసిపోకుండా ఇక్కడ ఎన్నికల విధులను వారు నిర్వర్తించడం విశేషమని ఎస్ఎపి క్యాంపు కేంద్రాన్ని సందర్శించిన ఫ్లయింగ్‌స్కాడ్ ప్రసాదరావు, ప్రభాకర్‌లు వివరించారు. వారి విధులను పరిశీలించి అభినందించారు. నంద్యాల జిల్లాలో 29, కర్నూలు జిల్లాలో 26 మండలానికి ఒకటి చొప్పున మొత్తం 55 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు జిల్లాలో మహిళా సిబ్బందితో ఎనిమిది, యూత్ సిబ్బంది రెండు పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటర్లను ప్రత్యేకంగా ఆకర్షించేందుకు ఈ విధంగా ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన తెలిపారు.

కర్నూలు నియోజకవర్గం ఎస్ఎపి క్యాంపు పాఠశాలలో వికలాంగ సిబ్బందితో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఫ్లయింగ్ స్కాడ్ ప్రసాదరావు

పిఏజి చేతికి జిపిఎఫ్ డేటా

వివరాల కోసం రాష్ట్రానికి ఆదేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ వివరాలను సేకరించే పనిలో ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నిమగ్నమైంది. ఈ వివరాలను సాధ్యమైనంత త్వరగా తమకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కూడా అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ వివరాలు ఎందుకు సేకరిస్తున్నారన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. ప్రధానంగా జిపిఎఫ్ సౌకర్యం పొందే ఉద్యోగల మాస్టర్ డేటాను పిఎజి అధికారులు కోరుతుండడం, అలాగే ఖాతాలకు సంబంధించి జిపిఎఫ్ ససెన్స్ డేటా గణాంకాలు అందించాలని కోరడం చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు కూడా చెల్లించడం లేదన్న ఆరోపణలు వస్తుండడం, అనేక సందర్భాల్లో ఉద్యోగులు బాహాటంగానే నిరసనలకు దిగడం తెలిసిందే. దీంతో అసలు ఎంతమంది ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు ఉన్నాయి, ఉద్యోగులు అడ్వాన్సులుగా ఎంత మొత్తం వినియోగించుకున్నారన్నది కూడా స్పష్టమైన గణాంకాలు వెలుగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి రాష్ట్రానికి లేఖ రావడం గమనార్హం. ఈ లేఖ ప్రకారం జిపి జిపిఎఫ్ ఉద్యోగులకు చెందిన దాదాపు 85 వేల ఖాతాల వివరాలను పిఏజికి పంపాల్సిఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ గుబులు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్రంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'క్రాస్ ఓటింగ్' అభ్యర్థులను కలవరపెడుతోంది. రాష్ట్రంలో అటు పార్లమెంట్‌కు, ఇటు అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగటంతో ఓటర్లకు రెండు ఓట్లు వేసే అవకాశం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఓటు ఒక పార్టీ అభ్యర్థికి, ఎంపి ఓటు మరో అభ్యర్థికి వేసే అవకాశం లభించింది.

అనేకచోట్ల ఆ తరహాలో పోలింగ్ జరిగిందంటూ వస్తున్న సమాచారం ఎన్‌డిఎ కూటమితో పాటు, వైసిపి అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కూటమిలో జనసేన అభ్యర్థులు పోటీ చేసిన చోట క్రాస్ ఓటింగ్ జరిగిందని చెబుతున్నారు. కొన్ని చోట్ల కూటమి ఓట్లు బదిలీ కాలేదని అంటుండగా, మరికొన్ని చోట్ల పార్టీల కతీతంగా ఒక సామాజిక తరగతికి చెందిన వారందరూ ఆ పార్టీకి ఓటు వేశారని అంటున్నారు. కాకినాడ, మచిలీపట్నం వంటి చోట్ల ఈ పరిస్థితి విజయావకాశాలను సైతం ప్రభావితంచేసేలా ఉందని సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానాల్లో జనసేకు వేసిన వారు పార్లమెంటుకు వేరే పార్టీకి వేసినట్లు చెబుతున్నారు.

ఒకే రకమైన గుర్తులతో...

జనసేన పోటీలో లేని చోట గాజుగ్లాసును ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్‌గా ప్రకటించడంతో పలు స్థానాల్లో గందరగోళానికి గురిచేసింది. కొన్ని చోట్ల గ్లాసును పోలిన బక్కెట్, పెన్ హోల్డర్‌ను కేటాయించింది. అలాగే పలు చోట్ల దాదాపుగా ఒకే పేరు గల వారు అభ్యర్థులుగా ఉండడం కూడా అయోమయానికి గురిచేశాయి,

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
విజయవాడ బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అరికె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ జిల్లింగ్, విజయవాడ-520008.
హైదరాబాద్ బ్రాంచ్ చిరునామా: షాట్ నెం.3 నుండి 6, ఫోర్త్ ఫ్లోర్, ఆటో ప్లాజా, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)తో చదవగల రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 30-05-2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం** ద్వారా **సదరు 30-05-2024న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:**టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అరికె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్లింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. **ఇ-వేలం**లో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **29-05-2024న సా.5.00గం.ల వరకు** లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
1.	9815448	శ్రీ అదిమూలం లక్ష్మినాథ్ (రుణగ్రహీత), శ్రీమతి సరితమాధురి అదిమూలం (సహ-రుణగ్రహీత)	Rs.12,59,624/- & 18.08.2021	రూ.5,40,000/- (రూపాయలు ఐదు లక్షల నలభైవేలు మాత్రమే)	రూ.54,000/- (రూపాయలు యాభైనాలుగు వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: తూర్పు గోదావరి జిల్లా, పెద్దపురం సబ్-రిజిస్ట్రీ, రంగంపేట్‌మండలం, వాడిసలేరు గ్రామపంచాయతీ, వాడిసలేరు రెవెన్యూ గ్రామం జిరోయిటి ఆర్.ఎస్.నెం.లు 174/4, 180/9బి, 768/2, 770/2, 771, 772, 773/1, 773/2, 774, 775/1ఏ, 775/2, 776/2ఏ, 776/4ఏ పూర్తి విస్తీర్ణం ఎక 15.85 సెంట్ల స్థలం అనునది డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ ఆం.ప్ర.ప్రభుత్వం, టిఎల్‌పి నెం.57/2015/ఆర్ నుండి అనుమతి పొందిన రూపంలో హౌసింగ్ ప్లాట్లలోకి విభజించబడినది, అందులో 266.66 చ.గ.లు లేదా 189.51 చ.మీ.ల విస్తీర్ణపు నార్తన్ పార్ట